BHARATH SAMACHAR DIGITAL

14, అక్టోబర్ 2025, మంగళవారం

భారత్ సమాచార్

నరేందర్ రెడ్డికి జిల్లా కమిటీలో చోటు కల్పించాలి



భారత్ సమాచార్.నెట్, మెదక్: వెల్దుర్తి ఉమ్మడి మండలంలో అజాతశత్రువుగా పేరుగాంచిన కాంగ్రెస్ నాయకులు హనుమన్నగారి నరేందర్ రెడ్డికి జిల్లా కమిటీలో చోటు కల్పించాలని మండల ముఖ్య నేతలు, కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుతున్నారు. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా ఉంటూ, కార్యకర్తలకు ఎల్లప్పుడూ పెద్దన్నగా అండగా నిలబడుతున్న నరేందర్ రెడ్డికి పదవి ఖాయమని ఆశిస్తున్నారు.

నర్సాపూర్ ఇంఛార్జి ఆవుల రాజిరెడ్డికి అత్యంత సన్నిహితుడైన ఈ నాయకుడు, తన సొంత సంస్థ ద్వారా 30 మంది వృద్ధ దంపతులకు రోజువారీగా భోజనం ఏర్పాటు చేయడంతో పాటు, పేద వధువులకు పుస్తె మెట్టలు పంపిణీ చేస్తున్న ఏకైక నాయకుడు అని కాంగ్రెస్ వర్గాలు గర్వంగా చెబుతున్నాయి. ఈ క్రియాశీలతను గుర్తించి జిల్లాలో స్థానం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

మరిన్ని కథనాలు

> పైప్‌లైన్ లీక్.. నర్సాపూర్, పటాన్‌చెరుకు తాగునీటి కష్టాలు

© 2025 Bharath Samachar